క్లుప్తంగా

కలశ బియ్యం సేకరణ



నర్సంపేట : పట్టణంలో వికాస తరంగిణి మహిళా విభాగం ఆధ్వర్యంలో సభ్యులు గురువారం కలశ బియ్యం సేకరణ చేపట్టారు. తొలుత నగర సంకీర్తన చేపట్టారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి–ఊర్మిళ దంపతుల నివాసం నుంచి సభ్యులు పురవీధుల మీదుగా వెళ్తూ కలశ బియ్యం సేకరించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షుడు కృష్ణారావు, రంగనాథ్ స్వామి, శ్రీధర్, వేంశెట్టి శ్రీనివాస్, రాందాస్, రాము, ఐలోని, రేణుక, లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



వర్ధన్నపేట : మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మధు పోగొట్టుకున్న రూ.18 వేల విలువైన సెల్‌ఫోన్‌ను అతడికి స్థానిక ఎస్సై ప్రవీణ్‌కుమార్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించి మొబైల్ ఫోన్‌ను గుర్తించినట్లు తెలిపారు. బాధితుడి సెల్‌ఫోన్‌ను సిబ్బంది మహారాష్ట్ర వెళ్లి సేకరించారని చెప్పారు.

కరపత్రాల ఆవిష్కరణ



వర్ధన్నపేట : ఈనెల 16, 18 తేదీల్లో మండలంలోని అంబేడ్కర్‌నగర్, బండౌతాపురం గ్రామాల్లో రైతుల కోసం నిర్వహించనున్న సాంకేతిక ప్రదర్శన ఎగ్జిబిషన్‌కు సంబంధించిన కరపత్రాలను వ్యవసాయాధికారులు గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రాంనర్సయ్య మాట్లాడారు. రైతుల కోసం అగ్రిటెక్ సాత్–వ్యవసాయ ఉత్పత్తులు, వాటి పునరుత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణపై ఆయా సంస్థలు నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడి ఔదార్యం




గీసుకొండ : మండలంలోని మనుగొండకు చెందిన చాపరి కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అతడికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి వైద్యం కోసం రూ.5 వేల సాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. బాలకిశోర్‌రెడ్డి పంపిన రూ.5 వేలను ఆ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి, కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో కుమారస్వామికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కందికొండ రాజు, మాదాసి రాంబాబు, తోట కమలాకర్, ఎంబాడి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సత్కారం



ఖానాపురం : ఎంపీడీఓ భారతి విధుల్లో చేరిన సందర్భంగా ఆమెను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో గురువారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ మాట్లాడారు. గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ రోజు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని చెప్పారు.

విశ్వకర్మ సంఘం కమిటీ ఎన్నిక



నర్సంపేట : విశ్వకర్మ సంఘం (కలప, ఇనుము) నర్సంపేట పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్మిల సుదర్శన్ చారి ఆదేశాల మేరకు సంఘం మండల అధ్యక్షుడు కల్వచర్ల రమణాచారి పట్టణంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కస్వోజుల బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శిగా మియాపురం గోవర్ధన్‌చారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులకు రమణాచారి ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు. కార్యవర్గాన్ని అభినందించారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

స్ఫూర్తిప్రదాత సేవాలాల్



నల్లబెల్లి : పూజలు నిర్వహిస్తున్న యాకూబ్



నెక్కొండ : నివాళులర్పిస్తున్న రంజిత్‌రెడ్డి



నర్సంపేట : మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి



పర్వతగిరి : మాట్లాడుతున్న జయరాజ్



ఖానాపురం : కొత్తూరులో..



దుగ్గొండి : పీజీతండాలో..



రాయపర్తి : జేతురాంతండాలో..

నర్సంపేట : సంత్ సేవాలాల్‌ను స్ఫూర్తిప్రదాతగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివర్ణించారు. సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్ నుంచి మాదన్నపేట రోడ్డులోని సేవాలాల్ మందిరం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడారు. సేవాలాల్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాడని కొనియాడారు. మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఏటీడీఏ బ్ల్యాఓ, జాటోతు జేతురాంనాయక్, భూక్య గోపాల్ నాయక్, అజ్మీర శంకర్‌నాయక్, భూక్య లక్ష్మణ్‌నాయక్, కొర్ర శోభ, ధరావత్ వీరన్న, భానోతు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

సేవాలాల్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని సూరిపెల్లిలో బాదావత్ నగేశ్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. సేవాలాల్ ఫ్లెక్సీకి టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సేవాలాల్ బోధనలతో బంజారాలను, లంబాడీలను జాగృతం చేశారని కీర్తించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎంపీటీసీ మాదాటి శారద, నాయకులు కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్‌రెడ్డి, మాదాటి శ్రీనివాస్, మందుల కవిరాజ్, వెంకన్న, సుధాకర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని మేడపల్లి శివారు లక్ష్మీతండాలో బంజారా కులదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంజారా సాధు అజ్మీర యాకూబ్ మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో తండా పెద్దమనిషి అజ్మీర బాసునాయక్, మాజీ ఎంపీటీసీ పాడ్యా భద్రునాయక్, అజ్మీర చందర్ నాయక్, బానోత్ మంజూల, చందులాల్, మాలోత్ బీక్య, మోహన్, భద్రు, సర్దార్, సుధాకర్, శ్రీనివాస్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : స్వేరోస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన బాలుర పాఠశాలలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం స్వేరోస్ జిల్లా జనరల్ సెక్రటరీ గారె జయరాజ్ మాట్లాడారు. సేవాలాల్ బంజారాల ఉన్నతి కోసం జీవితాంతం కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవిలాల్, ఉపాధ్యాయులు సురేశ్, మోహన్, సాంబయ్య, రవీందర్, రవి, స్వేరోస్ జిల్లా నాయకులు బానోతు రమేశ్, చిన్నపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని కొత్తూరు, ధర్మరావుపేట, తదితర తండాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, నాయకులు యాకూబ్‌నాయక్, సదర్‌లాల్, పకీర, జీవన్, చందు, బాలు, శ్రీను, కిషన్‌లాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని పీజీతండా, రాజ్యతండా, మంగలితండా, నారాయణతండా గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బోగ్‌బండారో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సమ్మయ్యనాయక్, లావుడ్యా రాజు, శంకర్, రాంధన్, రవీందర్ నాయక్, తిరుపతి, దంజ్యా, మధు, మంజీ, వీరస్వామినాయక్, భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, జేతురాంతండా, రావులతండాల్లో గిరిజనులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నేతావత్ వీరూ, నేతావత్ రమేశ్, నేతావత్ మోహన్, నేతావత్ వెంకటేశ్, నేతావత్ దస్రు, నేతావత్ చందర్ పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి



రాగంపేటలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఖానాపురం : ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రాగంపేటలో పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవానికి ఆదివారం హాజరైన ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వెంకటప్రసాదరావు, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు ఎలగందుల రాజు, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో క్రమశిక్షణ కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై జానీ పాషా

నెక్కొండ : విద్యార్థి దశలో క్రమశిక్షణ కీలకమని ఎస్సై షేక్ జానీ పాషా తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల/కళాశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు గురువారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. క్రమశిక్షణ అలవర్చుకుంటే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చని చెప్పారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని సాధన దిశగా క్రమశిక్షణతో ప్రయత్నించాలని తెలిపారు. కష్టపడి ప్రయత్నిస్తే విజయం ఖాయమన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



మౌనికకు చెక్కును అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

వర్ధన్నపేట : పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయుడు పి.సదానందం కోరారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో గతేడాది పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన మౌనికకు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రూ.10 వేల నగదు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సదానందం మాట్లాడారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమన్నారు. విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భరత్‌కుమార్, సుభాష్‌రెడ్డి, సంధ్య, జయశ్రీ, మరళీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య ప్రణాళికతో ప్రజారోగ్య రక్షణ



సిబ్బందికి ఇన్సూరెన్స్ పత్రాలు అందిస్తున్న ప్రత్యేక అధికారి రాధిక, కార్యదర్శి రాజు



ఖాదర్‌పేట పంచాయతీ కార్మికురాలు ఎల్లమ్మను సన్మానిస్తున్న ఎంపీఓ శ్రీధర్‌రాజు

చెన్నారావుపేట : పారిశుద్ధ్య ప్రణాళికతో ప్రజారోగ్య పరిరక్షణకు బాటలు వేయొచ్చని మండల ప్రత్యేక అధికారి రాధిక తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళిక ముగింపు కార్యక్రమాలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాధిక మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో, పరిశుభ్రతలో పారిశుద్ధ్య, గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమని చెప్పారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రత్యేక అధికారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే రూ.10 లక్షల పోస్టల్ ఇన్సూరెన్స్ పత్రాలను సిబ్బందికి అందజేశారు. కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

రేపు మెగా రక్తదాన శిబిరం

నర్సంపేట : బీఆర్‌ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రేపు (ఈనెల 17న) ఉదయం 9 గంటలకు యూత్ విభాగం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు పార్టీ యూత్ విభాగం నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్‌ను 9701123749లో లేదా పార్టీ కార్యాలయాన్ని సెల్ నంబర్ 9959838414, 9381333314ల్లో సంప్రదించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

‘ధర్మభిక్షం స్ఫూర్తితో పోరాడాలి’



నర్సంపేట : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ కోరారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్ ధర్మభిక్షం 102వ జయంతి వేడుకలను తెలంగాణ గీత పనివాళ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి తిరుపతి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. దున్నేవాడికే భూమి కావాలని, గీసే వాడిదే తాటి చెట్టు అని, తదితర చట్టాల కోసం పార్లమెంటులో గళమెత్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీకేఎంఏ జిల్లా కార్యదర్శి అక్కపల్లి రమేశ్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు కోరబోయిన కుమారస్వామి, ఏఐటీసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్, వృత్తి సంఘాల నాయకులు ఇల్లందుల సాంబయ్య, అయితే యాకూబ్, గడ్డం నాగరాజు, గద్ద రవి పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

మామునూరు : బెల్ట్‌షాపులపై దాడిచేసి రూ.12600 విలువైన మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అల్లం రాంబాబు తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై శరత్, మామునూరు ఎస్సై కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

బూత్ సంయోజక సమ్మేళనం



నర్సంపేట : పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ అనుబంధ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు భరత్ యాదవ్, నర్సంపేట అసెంబ్లీ ప్రభారి సత్యపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్యాణి సమక్షంలో గురువారం బూత్ సంయోజక సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత సెల్వా, వినయ్, రాజ్‌కుమార్, నరేశ్, విక్రమ్ బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యువమోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, మండల అధ్యక్షుడు తనుగుల అంబేడ్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు పురపాటి సాయి, నర్సంపేట ప్రధాన కార్యదర్శులు ఠాకూర్ విజయ్‌సింగ్, సామల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, కక్కెర్ల శివమణి, భవానీ శంకర్, కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిట్స్‌లో ప్రాంగణ నియామకాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ (బిట్స్)లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఔరంగాబాద్‌లోని దూత్ ట్రాన్స్‌మిషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ ఇంజీనరింగ్ విభాగాలకు చెందిన సుమారు 300 మందికిపైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించారు. అనంతరం 38 మంది ఎంపికైనట్లు కంపెనీ ప్రతినిధులు ప్రకటించారు. ఎంపికైన వారిని బీటెక్ పూర్తి కాగానే జాబ్‌లో చేర్చుకుంటామని వారు చెప్పారు. అనంతరం నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిహరన్, ముఖ్య ప్రాంగణ నియామకపు అధికారి సురేశ్, ట్రెయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ హెడ్ షఫీ అహ్మద్ ఫర్వేజ్, అకడమిక్ కోఆర్డినేటర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జయముఖిలో..

మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ఎడ్వేద కంపెనీ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. మెకానికల్, సివిల్, ట్రిపుల్ ఈ, ఈసీఈ, కంప్యూటర్ సైన్స్ చివరి సంవత్సరం చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. 36 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జానకి వెల్లడించారు.

‘లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం’



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారావు

నర్సంపేట : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా శ్రేణులు కృషి చేయాలని వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల క్లస్టర్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రభారి సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ చెప్పారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ ప్రవాస యోజన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని చెప్పారు. తద్వారా పార్టీ గెలుపునకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీశ్‌షా, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు భరత్‌వీర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కల్యాణి, కౌన్సిలర్లు రాజు, గోల్యానాయక్ పాల్గొన్నారు.

అవగాహనతోనే జీవితంలో ఉన్నతి



మాట్లాడుతున్న ఎస్సై పరమేశ్వర్

దుగ్గొండి : అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావడం ద్వారానే జీవితంలో ఉన్నతి సాధించగలమని ఎస్సై పరమేశ్వర్ స్పష్టం చేశారు. ‘బేటీ పడావో బేటీ బచావో’ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలసభ నిర్వహించారు. స్కూల్ నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ ద్వారా ప్రజలకు అందే సేవలను వివరించారు. బాలికలు చైతన్యవంతం కావాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామస్వామి, సుజీత, అజీజ్, అహ్మద్, రజిని, సంధ్యారాణి, నరేశ్, అరుణ, కరుణ పాల్గొన్నారు.

నేటి సమ్మెను జయప్రదం చేయండి



నర్సంపేట : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు (శుక్రవారం) తలపెట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ కోరారు. రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్ నుంచి అంబేడ్కర్ సెంటర్ మీదుగా పాకాల సెంటర్ వరకు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి, మల్లేశం, యువరాజు, రాజేందర్, మునీశ్వర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ, బ్యాంకింగ్, రైల్వే, సింగరేణి, తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కార్మిక చట్టాలను సవరించిందని తెలిపారు. ప్రజలకు నష్టం కలిగించే సంపన్నులకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తోందని చెప్పారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మినారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, జిల్లా కమిటీ సభ్యుడు హన్మకొండ శ్రీధర్, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, ఏఐఎఫ్‌టీయూ (న్యూ) జిల్లా కార్యదర్శి ఎల్లన్న, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, హమాలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు కందికొండ రాజు, జనార్దన్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

చెన్నారావుపేట : ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల పాశం మల్లికార్జున్ ఆధ్వర్యంలో సిద్దార్థ హైస్కూల్ హెచ్‌ఎం అండెం కరుణాకర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడారు. సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్కరాజు, టేకుల స్వామి, రఘు, బాదావత్ రమేశ్, అన్నెబోయిన అనిల్, ప్రశాంత్, సునీల్, స్వామి, అనిల్, వీరన్న, వెంకన్న, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించాలని ప్రచారం

దుగ్గొండి : సమ్మె, బంద్‌కు సహకరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గిర్నిబావిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల నర్సింహారెడ్డి, కోడెం రమేశ్, కొంగర నర్సింహస్వామి, వేములపల్లి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట : తెలంగాణ కోసం 2001 నుంచి 2014 వరకు ఉద్యమించిన వారితో జిల్లా కార్యదర్శి కొడగాని రాజవీరు, ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పునూతుల లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడిగా అంగోతు వీరాసింగ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా ఊడ్గుల సాంబయ్య, రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా బానోతు గణేశ్, సహాయ కార్యదర్శిగా శీలం రాజు, కోశాధికారిగా సునీల్‌తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. కార్యవర్గానికి ఉపాధ్యక్షుడు వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవీరు నియామక పత్రం అందజేశారు.